

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 సంచిక : 124 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 11 - 12 - 2022 ) పేజీలు : 13


## వారాహి_ _ _ రెడీ ఫర్ ఎలక్షన్ బ్యాటిల్

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేపట్టబోయే యాత్రకు ప్రత్యేక వాహనం సిద్ధమవుతోంది. ఈ వాహనం వీడియోను పవన్ కళ్యాణ్ ట్విట్టర్లో పోస్ట్ చేశారు. 'వారాహి'... రెడీ ఫర్ ఎలక్షన్ బ్యాటిల్ – అని ప్రకటించారు. ఈ వాహనాన్ని, ట్రయల్ రన్ ను పవన్ కళ్యాణ్ బుధవారం హైదరాబాద్ లో పరిశీలించారు. వాహనానికి సంబంధించి కొన్ని ముఖ్య సూచనలను పార్టీ నాయకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి ఇచ్చారు. వాహనాన్ని తీర్చిదిద్దుతున్న సాంకేతిక నిపుణులతోను చర్చించారు. దుర్గాదేవి సప్త మాతృకల్లో ఒకరు... వారాహి. ఈ వాహనానికి వారాహి అమ్మవారి పేరు పెట్టారు. అన్ని దిక్కులను కాచే అమ్మవారిగా పురాణాలు చెబుతాయి. దుర్గా దేవి సప్త మాతృకల్లో వారాహి అమ్మవారు ఒకరు... ఆ సప్త మాతృకలు రక్త బీజుడు అనే రాక్షసుడిని సంహరించారు.

*** ప్రత్యేక లైటింగ్_ _ _ ఆధునిక సౌండ్ సిస్టమ్స్**

వారాహి.. వాహనాన్ని ప్రత్యేక భద్రత చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దారు. పవన్ కళ్యాణ్ పర్యటనలు చేసిన సందర్భంలో విద్యుద్దీపాలు ఆర్పి వేసి కక్ష సాధింపు చర్యలకు దిగే సంస్కృతినీ చూస్తున్నాం. ఇటీవల విశాఖపట్నం పర్యటన సందర్భంలో వీధి దీపాలు ఆర్పివేసిన విషయం విదితమే. వారాహి వాహనంపై ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. వాహనం నుంచి పవన్ కళ్యాణ్ ప్రసంగించే సందర్భంలో – లైటింగ్ పరమైన ఇబ్బందులు లేకుండా వాహనం చుట్టూ లైట్లు ఏర్పాట్లు చేశారు. ఆధునిక సౌండ్ సిస్టం వినియోగించారు. వేల మందికి స్పష్టంగా పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం



వినిపించే విధంగా ఈ సౌండ్ సిస్టం ఉంటుంది. వారాహి.. వాహనానికి నలువైపులా సీసీ కెమెరాలు అమర్చారు. వాహనం నిలిపిన, సభ నిర్వహించే ప్రదేశంలో పరిస్థితి రికార్డయ్యే ఫుటేజ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సర్వర్ కి రియల్ టైంలో వెళ్తుంది. 2008 నుంచి ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ పర్యటనల్లో ఎదురయిన అంశాలని దృష్టిలో ఉంచుకొని భద్రత చర్యలు తీసుకున్నారు.

*** కొండగట్టులో పూజలు**

వాహనం లోపల పవన్ కళ్యాణ్ తో పాటు మరో ఇద్దరు కూర్చొని చర్చించుకునే ఏర్పాటు ఉంది. అక్కడి నుంచి హైడ్రాలిక్ విధానంలో మెట్లు ఉంటాయి. వాటి ద్వారా వాహనం మీదకు చేరవచ్చు. జగిత్యాల జిల్లా కొండగట్టు క్షేత్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు చేయించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. తదుపరి ఈ వాహనం పర్యటనకు వస్తుంది.

## జనసేన పక్షాన అన్ని గ్రామాల్లో 'జాతీయ రైతు దినోత్సవం'



న్యూస్ ( జనస్వరం ) : డిసెంబర్ 23న 'జాతీయ రైతు దినోత్సవం'ను పురస్కరించుకొని జనసేన పార్టీ పక్షాన 'జాతీయ రైతు దినోత్సవం' వేడుకగా జరుపుకుందాం అని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతాంగం పట్ల ఉన్న మక్కువతో "కౌలు రైతు భరోసా" కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆర్థిక సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న 3 వేల మందికి పైగా రైతు కుటుంబాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక సహాయం అందజేసి, వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నారు. 'జాతీయ రైతు దినోత్సవం' రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్ని గ్రామాల్లో జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు సమష్టిగా ఏర్పడి స్థానిక రైతులతో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పవన్ కళ్యాణ్ గారు రైతాంగం కోసం పరితపిస్తున్న విధానాన్ని వివరించాలి. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే విధానాలను గురించి అందరికీ తెలియజేసి, రైతు సంక్షేమం కోసం జనసేన పని చేస్తుందనే భరోసా రైతులకు కల్పించాలని నాగబాబు కోరారు.

## యువతలో రాజకీయ చైతన్యం నింపడానికే జనసేన 'యువ శక్తి'



ఉత్తరాంధ్ర కళా వైభవం ఉట్టిపడేలా... సంస్కృతి, సంప్రదాయలు ప్రతిబింబించేలా, యువత సత్తా చాటేలా జనసేన పార్టీ "యువ శక్తి" కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహిస్తామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే యువతకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆదివారం ఉదయం శ్రీకాకుళంలో జనసేన పార్టీ యువ శక్తి కార్యక్రమ పోస్టర్ ను ఉత్తరాంధ్ర నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర పాంత్రంపై జనసేన పార్టీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ ప్రాంతంలో మంచి నాయకత్వాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. అందులో భాగంగా జనవరి 12వ తేదీన యువ శక్తి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమం ఉంటుంది. ఉత్తరాంధ్ర కళా వైభవం రాష్ట్రవ్యాప్తంగా తెలిసేలా కళాకారుల ప్రదర్శనలతో పాటు యువతలో రాజకీయ చైతన్యం కలిగించేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నాం.

ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి ఉపాధి కోసమే కాకుండా చదువుకోవడం కోసం వలసలు వెళ్లాల్సి వస్తోందని యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీలో బోధకుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, హాస్టల్స్ లో కనీస సదుపాయాలు లేవని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క ఉద్యోగం యువతకు కల్పించలేదు. కొత్తగా పేరు రిజిస్టర్ చేసుకున్న యువతకు జాబ్ కార్డులు ఇవ్వొద్దని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులకు ప్రభుత్వ పెద్దలు ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమైన చర్య. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ అని హామీ ఇచ్చి మాట తప్పిన ప్రభుత్వం... ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడటంతో పోలీస్ శాఖలో ఉద్యోగాలు అంటూ హడావుడి చేస్తోంది. ఈ మూడేళ్లు ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా యువతను మానసికంగా వేధించారు. కొంతమంది యువత ఏజ్ బార్ అయ్యిందనే ఆందోళనలో ఉన్నారు. వారికి మూడేళ్ల వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల న్యాయమైన డిమాండ్ కు జనసేన పార్టీ అండగా ఉంటుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏజ్ బార్ అయిపోయిన అభ్యర్థులకు పోలీసు శాఖ ఉద్యోగాల భర్తీలో వయోపరిమితిని మూడేళ్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ( మిగతా 3 లో )



## ఎడిటోరియల్

# మూఢనమ్మకాల నిర్మూలన కోసం విద్యార్థి, యువజనులు ఉద్యమించాలి

ఆదిమానవుడు ప్రకృతిశక్తులైన ఉరుములు, మెరుపులు, పిడుగులు, జడివానలు మొదలైనవి చేసే భీకరమైన నష్టాలను చూసి భయపడ్డాడు. వాటిని అర్థం చేసుకోలేని అజ్ఞానంవల్ల, ఈ ప్రపంచంలో తమకు తెలియని వేరే ఏదో ఒక బలమైన శక్తి ఉందని భావించాడు. ఆ బలమైన శక్తినే తర్వాతి కాలంలో దేవుడు అని నమ్మడం మొదలు పెట్టాడు. సమాజంలో వర్గాలు ఏర్పడే క్రమంలో పూజారివర్గం అనేది ఒకటి పుట్టుకువచ్చింది. తాము దైవదూతలమని, తాము చెప్పిందే వినాలని, దేవుడు, మతం మొదలైన విషయాలను తమ నియంత్రణకోసం పటిష్టం చేసి, ప్రజలను తమకు విధేయులుగా ఉండే ఏర్పాటు చేసుకున్నారు. అట్లా ప్రజలు, వారిని పరిపాలించేవారు అనే రెండు వర్గాలు తయారు అయ్యారని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ ప్రజానేస్తం కామ్రేడ్ బోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు . దేవుడి పేరుమీద కర్మకాండలు, యజ్ఞాలు, యాగాలు చేస్తూ ఒక తత్త్వశాస్త్రాన్ని అభివృద్ధి చేశారు. ఆ తత్త్వశాస్త్రం ప్రజల్ని అజ్ఞానంలో ఉంచి, దోపిడీ చేసే ఒక నియంత్రణ సాధనంగా పూజారి వర్గానికి పనికి వచ్చింది. ఆదిమానవుడు తన అనుభవజ్ఞానంతో రూపొందించుకున్న సంస్కృతికి సంబంధించిన అనేక సదాచారాలను మతంలో విలీనం చేశారు. ఈ మతతత్త్వం అనేది ప్రకృతిలో సంభవించే ప్రతిమార్పుకు దైవాన్నే ఆధారంగా, మూలకారణంగా చూపింది. తద్వారా ప్రజల్ని దోపిడీ చేసే శక్తులకు ఆయుధంగా మారిందనీ ప్రజా నేస్తం బోరన్నగారి నేతాజీ సుభాషన్న విద్యార్థి, యువజనలకు రాసిన చైతన్య లేఖలో తెలిపారు. రాజు దైవాంశ సంభూతుడని, వర్ణవ్యవస్థను దేవుడే ఏర్పర్చాడని, కష్టసుఖాలు పూర్వజన్మలో చేసిన కర్మల ఫలితాలని, సాంఘిక పరిస్థితులన్నింటికీ మతపరమైన కారణాలే చూపింది.

కాలం గడిచేకొద్దీ మొత్తం మానవ జీవన విధానం మీద మతం పట్టు సాధించింది. మతతత్వాన్ని బోధిస్తూ, దానిమీద ఆధారపడి పబ్బంగడుపుకున్న ప్రభువులు సాధారణ ప్రజలమీద ఆధిపత్యాన్ని, నియంత్రణను సాధించారు. రాజులు, మతబోధకులు కలిసి ప్రజల్ని పాలిస్తున్న పేరుమీద దోపిడీ చేశారనీ ప్రజా నేస్తం బోరన్నగారి నేతాజీ సుభాషన్న ఆరోపించారు. కానీ మరోవైపు ఆదిమకాలం నుండి కూడా ప్రకృతిని, దానిలో సంభవించే మార్పుల్ని పరిమితమైన చైతన్యంలోంచే అయినా సరిగ్గా అర్థం చేసుకున్నవారు కూడా ఉన్నారనీ,. విశ్వానికి ఆవల అతీతశక్తులు, దేవుడు, దయ్యం అనేవేవీ లేవని, మతం అనేది ప్రజలను దోపిడీ చేయడం కోసం రూపొందించిన సాధనమని చార్వాకులు, లోకాయత్తులు మొదలైన తొట్టతొలి భౌతికవాదులు తేటతెల్లం చేశారనీ, అయితే వీరి సంఖ్య తక్కువగా ఉండడం, ప్రపంచాన్ని అర్థం



చేసుకోగలిగే వైజ్ఞానిక శాస్త్రాలు లేకపోవడం, మనిషిలో సహజంగా ఉండే భయం అనేవి అన్నీ కలగలిసి మతవాదుల ఆధిపత్యాన్నే ముందువరుసలో నిలబెట్టాయనీ నూతన ప్రజాస్వామిక విప్లవ సమాజ స్వాప్నికుడు, అభ్యుదయ వాది, ప్రజానేస్తం పేర్కొన్నారు. మనుధర్మశాస్త్రం 'శూద్రుణ్ణిగానీ, స్త్రీనిగానీ, నాస్తికున్నిగానీ చంపడం చాలా చిన్నపాపం' అంటుంది. మతాన్ని స్థిరపర్చడం కోసం, బలపర్చడం కోసం, ప్రజల్ని మరింత కట్టుదిట్టంగా దోచుకోవడం కోసం రాసినటువంటి ఈమనుధర్మశాస్త్రం అనబడే మతతత్త్వశాస్త్రంలోని ఈ వాక్యం, మతం యొక్క లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందనీ పేర్కొన్నారు. విశ్వవిఖ్యాత బ్రిటీష్ ఆంత్రోపాలజిస్ట్ చార్లెస్ ఫిలిప్ డార్విన్ రాసిన జీవపరిణామ సిద్ధాంతం ప్రకారం, ఈ భూమ్మీద మానవుడే మహాశక్తి సంపన్నుడు, ఆ మానవుడి చేతులు, చేపరెక్కల కంటే దృఢమైనవనీ, కళ్లు అనంత విశ్వాన్ని కూడా దర్శించగలవనీ, చెవులు ప్రపంచపు అవతల మాట్లాడే మాటల్ని కూడా వినగలవనీ,. పర్వతాల గుండా సొరంగమార్గం కూడా వేసుకొని పోగలిగే శక్తి, ఎడారి భూముల్లోకి కూడా నీళ్లను మళ్లించగల శక్తి కేవలం మానవుడికీ మాత్రమే సొంతమనీ, కనుక ఆ మానవుడే తన సొంత శ్రమశక్తిద్వారా విజ్ఞాన శాస్త్రాలను రూపొందించాడనీ పేర్కొన్నారు.

మానవుడు ప్రకృతిలోని ఏ విషయాన్నైనా విశ్లేషించగలిగే అనేక రకాల విజ్ఞాన శాస్త్రాలను రోజురోజుకు మరింత అభివద్ధి చేస్తున్నాడనీ, ఒకప్పుడు భౌతికశాస్త్రం ఒక్కటే ఉండేది. ఇప్పుడు భూ భౌతికశాస్త్రం – ఖగోళశాస్త్రం కూడా ఉన్నాయి. పూర్వం రసాయన శాస్త్రం మాత్రమే ఉండేది. ఇప్పుడు భూ రసాయన శాస్త్రం, వ్యవసాయ రసాయన శాస్త్రం కూడా ఉన్నాయి. నూతన జ్ఞానం అభివృద్ధి అయ్యేకొద్దీ అనేకానేక శాస్త్రాలు శాఖోపశాఖలుగా విస్తరిస్తూ పోతున్నాయనీ విద్యార్థి, యువజనులకు పేర్కొన్నారు. ఈ తరుణంలో ఒకవైపు గుండెను తీసి మళ్లీ అమర్చే శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతూ ఉంటే... మూఢనమ్మకాలు, దేవుడు, దయ్యం, బాణామతి మంత్రాలు ఇలాంటివి ఇంకొకవైపు పెరిగిపోతున్నాయనీ, మనిషి సజీవ సమాధి అయితే మోక్షం లభిస్తుందని చావడానికి సైతం వెనుకాడని మౌఢ్యం కూడా వ్యాపిస్తున్నదనీ, సొంత పిల్లల్ని, కుటుంబ సభ్యుల్ని సైతం నరబలి ఇవ్వడానికి సిద్ధమౌతున్న అవాంఛనీయ వాతావరణం మన సమాజంలో చోటుచేసుకుంటున్నదనీ సామాజిక పరివర్తకుడు , ఏదో ఒక రోజు సాయుధ పోరాటం ద్వారానే ఈ దోపిడీ వ్యవస్థ మారుతుందనే ప్రగాఢ నమ్మకం ఉన్న నక్సల్బరి వర్గ పోరాట వాది, కమ్యూనిస్టు, విప్లవకారుడు కామ్రేడ్ బోరన్నగారి నేతాజీ సుభాషన్న తాజాగా విద్యార్థి, యువజన లోకానికి రాసిన చైతన్య గీతికలో పేర్కొన్నారు.

మనిషి జీవితాన్ని మరింత అభివృద్ధి చేసి, ఉన్నత మార్గాలవైపు నడిపించడం కోసం ఒకవైపు విజ్ఞానశాస్త్రాలు కృషి చేస్తుంటే, మతవాదులు మాత్రం తమ పబ్బం గడుపుకోవడం కోసం ప్రజల్లో మతాన్ని, మూఢనమ్మకాల్ని మరింత ప్రచారం చేస్తున్నారనీ,. దాని విషప్రభావం సమాజాన్ని మళ్లీ వెనక్కి తీసుకుపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సామాజిక వాతావరణంలో హేతువాద, మానవతావాద దృక్పథాన్ని అధ్యయనం చేయాలని, మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ మార్క్సిస్ట్, లెనినిస్ట్ సాహిత్యాన్ని,కమ్యూనిస్టు ప్రణాళికను తప్పనిసరిగా చదవాలని, చదివిన ఒక్కరు, పదిమందికీ తెలియజేయడం బుద్ధిజీవులందరి బాధ్యతగా ప్రజా నేస్తం బోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. హేతువాదమే మానవతావాదమనీ, మనిషిని వేరొక మనిషి దోపిడీ చేయనటువంటి నూతన సమాజం కేవలం కమ్యూనిస్టు సమాజంతోనే నూతన సమ సమాజం నిర్మాణం జరుగుతుందని, అదే ప్రపంచ మానవాళికి అవసరమైన జీవగంజి అని తెలుపడం, తెలుసుకోవడం బుద్ధి జీవుల విద్యార్థుల యువజనుల సమాజ మార్పును కాంక్షించే ప్రగతిశీల వాదుల కర్తవ్యమని పేర్కొన్నారు.

" దేవుడిని తయారు చేసినవాడు స్వార్థపరుడని, శ్రమ చేయకుండానే ఇతరుల కాయకష్టమును, శ్రమని దోచుకునే దొంగని, దేవుడి పేరును ప్రచారంచేసేవాడు ప్రజాధనంను దోచుకునే దొంగల ముఠా సభ్యుడని, దేవుడిని పూజించేవాడు అమాయకుడు, అజ్ఞానుడు, అనాగరికుడనీ ప్రజా నేస్తం బోరన్నగారి నేతాజీ సుభాషన్న విమర్శించారు.

– బోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్

# ఎగువ సభ కోసం దిగజారుడుతనం!

ఎగువ సభ కోసం జరగబోయే ఎన్నికల నేపథ్యంలో వైకాపా ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా సాగిస్తున్న ఓటర్ల నమోదు కార్యక్రమం, విలువల దిగజారుడుతనానికి దర్పణంగా నిలవడం ఇప్పుడు రాజకీయ పరిశీలకులను సైతం నివ్వెరపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాలో నిరక్షరాస్యులు సైతం చోటు సంపాదించుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. పట్టభద్రులను మాత్రమే ఓటర్లుగా నమోదు చేయించవలసి ఉండగా... 3, 4, 10, ఇంటర్ విద్యార్హతలు ఉన్న వారిని కూడా చేర్చడానికి దరఖాస్తులు చేస్తుండడం అధికార దుర్వినియోగమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఒకరి పేరుతోనే నాలుగైదు అర్జీలు సైతం పెట్టడం, ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపకుండానే వారందరికీ జాబితాలో చోటు కల్పించడం చూస్తుంటే అధికార పార్టీ తెంపరితనాన్ని సూచిస్తోంది. ఫలితంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో బోగస్ ఓట్లు బయటపడుతున్నాయి. ఈ ప్రహసనమంతా ప్రజాస్వామ్య విలువలనే పరిహాసం చేయడమేననే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి మరీ పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు లక్ష్యాలు నిర్దేశించడంతో... వారి మెప్పు పొందడం కోసం వాలంటీర్లు చెలరేగిపోయారు.

పరిపాలనా వ్యవస్థలో శాసన సభ, శాసన మండలి రెండు కీలకమైన విభాగాలు. ఎగువ సభ, విధాన పరిషత్తుగా వ్యవహరించే శాసన మండలిని ఏర్పాటు చేసుకోవడం, లేదా రద్దు చేసుకునే అధికారం రాష్ట్రాలకే ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని 28 రాష్ట్రాలలో కేవలం ఆరు రాష్ట్రాలలో మాత్రమే శాసన మండలి ఉంది. ఎమ్మెల్సీలుగా వ్యవహరించే శాసన మండలి సభ్యులు ప్రజలచే పరోక్షంగా ఎన్నికవుతారు. ఎన్నికైన స్థానిక సంస్థలు, అసెంబ్లీ సభ్యులు, గవర్నర్, గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు మొదలైన వారు ఎన్నుకుంటారు. ఎగువ సభలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మూడొంతుల సభకు ఎన్నికలు జరుపుతారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1958 నుంచి 1985 వరకు ఎగువ సభగా పేర్కొనే శాసన మండలి కొనసాగింది. తర్వాత కొన్నాళ్లు రద్దయినా తిరిగి 2007లో శాసన మండలి ఉనికిలోకి వచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత కూడా కొనసాగుతోంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో 58 సీట్లు ఉన్నాయి. వీటిలో 8 సీట్లను నామినేట్ చేయడం ద్వారా భర్తీ చేస్తారు. మిగతా 50 సీట్ల కోసం పరోక్ష ఎన్నికలు జరుగుతాయి. వీటిలో 20 మందిని ఎమ్మెల్యేలు, 20 మందిని స్థానిక సంస్థల ప్రతినిధులు, 5గురిని పట్టభద్రులు, 5గురిని ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు. వీటిలో ఖాళీగా ఉన్న, పదవీకాలం ముగుస్తున్న స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది. ఆయా స్థానాలలో గెలుపొందడం కోసం, తద్వారా మండలిలో మరింత పట్టు సాధించడం కోసం వైకాపా నేతల అండదండలతో వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి చేపట్టిన నమోదు కార్యక్రమంలోనే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేంతగా అత్యుత్సాహం కనిపిస్తోంది.

శాసనమండలికి సంబంధించి ప్రస్తుతం శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రులు, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయులు, కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన ఎన్నికల జాబితా తయారీ ప్రక్రియ జరుగుతోంది. ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే డిగ్రీ విద్యార్హత లేని 2,163 మంది అనర్హులను ఓటర్లుగా నమోదు చేశారు. 8486 మంది పేర్లు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉన్నాయని తేలింది. ఈ మేరకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. మిగతా పట్టభద్రుల నియోజక వర్గాలలోనూ ఇదే పరిస్థితి. అసలు ఓటరు నమోదు సహా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి పనులనూ వాలంటీర్లకు అప్పగించరాదంటూ ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. అయినా అధికారం అండదండలతో వైకాపా నేతలు సాగిస్తున్న ఈ వ్యవహారంలో ఆ ఆదేశాలను తుంగలో తొక్కారు. పైగా వాలంటీర్లు వైకాపా సానుభూతి పరులు, మద్దతు దారుల దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకుంటున్నారని, ప్రతిపక్షాల మద్దతుదారుల దరఖాస్తులను పరిగణించడం లేదనే ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఓటర్ల నమోదుకు సంబంధించి వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశాలు పెట్టి మరీ వాలంటీర్లకు ఆదేశాలు ఇస్తున్నారు. పట్టభద్రులు ఓటును ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చు. అయితే దరఖాస్తుతో పాటు సంబంధిత విద్యార్హతకు తగిన పట్టాను అప్‌లోడ్ చేయాలి. దీన్ని సైతం పట్టించుకోకుండా ఏదో ఒక పత్రాన్నో, లేదా వేరొకరి పట్టానో అనుసంధానిస్తున్నా పట్టించుకునే నాధుడు లేడు. ఇలా మొత్తం మీద పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏకంగా 43,512 డూప్లికేటు ఓటర్లు నమోదయినట్టు తేలింది. పట్టభద్రుల ఓటర్ల జాబితాలో తగిన విద్యార్హతలు లేని 20,718 పేర్లు ఉన్నట్టు బయటపడింది. వీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అనర్హులను తొలగించాలంటూ ఎట్టకేలకు ఎన్నికల సంఘం జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తిన తర్వాత చర్యలు తీసుకునే బదులు ముసాయిదా జాబితాను ఖరారు చేసేప్పుడే తగిన పరిశీలన జరిపి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చింది. 2.5 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని గొప్పలు చెప్పుకుంది. నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం అందించింది. పాదయాత్ర సమయంలో, ప్రభుత్వంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు చూసి తమ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయనే ఆశతో చాలీచాలని జీతానికి వాలంటీర్లు సేవలు అందించారు. ఇప్పుడు వీళ్లపై పెత్తనం వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షలకు పైగా గ్రామ సారథులను నియమించాలనుకోవడం దుర్మార్గం. ఇది కచ్చితంగా అప్రజాస్వామికం. దేనికోసం మీరు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలి.

* కలసికట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

జనసేన పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్ర వెనకబాటుతనం తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోబోతోంది. ఉపాధి కోసం వలస నిరోధానికి ఎటువంటి పాలసీలు అమలు చేయబోతున్నారు. సొంత ప్రాంతంలోనే యువత ఉద్యోగాలు చేసుకునేలా పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల ఆహ్వానానికి ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో అన్నది పవన్ కళ్యాణ్ గారు యువశక్తి కార్యక్రమంలో వెల్లడిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. అందరం కలిసి కట్టుగా పని చేసి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలి" అని కోరారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర అధికార ప్రతినిధులు, అసెంబ్లీ ఇంచార్జులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# బతకడానికే కాదు.. భవిష్యత్తు కోసమూ వలసవాదమే




న్యూస్ ( జనస్వరం ) : 'నా తల్లిదండ్రులు బతుకు కోసం వలసలు వెళ్లి బతుకుతున్నారు... మేం చదువుల కోసం, భవిష్యత్తు వెతుక్కోవడానికి కూడా వలస వెళ్లాల్సి వస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో ఉన్నది కేవలం నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే.. డిగ్రీ కాలేజీలు లేవు.. నైపుణ్య శిక్షణ కోసం ఐటీఐల్లో విద్య, మౌలిక వసతులు కనిపించవు. ఇంక మేం నాణ్యమైన విద్య కోసం ఏం చేయాలి..? నా చెల్లి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారిణి. చదువుల్లో ఆణిముత్యం. కానీ సరైన కళాశాలలు లేక వేరే ఊరు పంపి చదివించలేక ఆమెకు 18 ఏళ్లకే పెళ్లి చేసేశారు.. ఆమె జీవితానికి, భవిష్యత్తుకు సమాధానం ఎవరు చెబుతారు..? చదువుకుందామంటే కళాశాలలు లేవు... పోనీ వ్యవసాయం చేసుకుందామంటే సరైన సాగునీటి వసతి లేదు. చెప్పడానికి మాత్రం వంశధార, నాగావళి, మహేంద్ర తనయ వంటి నదులు ఉన్నా, పారుదల లేక వెనుకపడ్డాం... మా జీవితాలకు ఎవరు సమాధానం చెప్తారు?' అని శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజక వర్గానికి చెందిన యువకుడు, ప్రస్తుతం విజయవాడలో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి దిలీప్ కళ్యాణ్ సూటిగా పాలకులను ప్రశ్నించాడు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శ్రీకాకుళంలో శనివారం సాయంత్రం జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు విద్యార్థులతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమకు ఎదురవుతున్న అనుభవాలను శ్రీ మనోహర్ గారి ముందు చెప్పుకొన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ సొమ్ము సకాలంలో అందడం లేదని, ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలో చదువుతుంటే, మూడో సంవత్సరం ఫీజు రీయంబర్సుమెంట్ సొమ్ము వేస్తోందని వాపోయారు. దీనివల్ల కళాశాలల్లో సకాలంలో సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు ఇవ్వడం లేదని శ్రీ మనోహర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వసతి గృహల్లో బురద నీరులాంటి చారు తాగాల్సి వస్తోందని, యువతులకు సైతం సరైన వసతులు లేవని చెప్పారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్ ప్రకారం ఇష్టానుసారం పథకాలకు పేర్లు పెట్టకూడదు.. కానీ ఈ ప్రభుత్వం వాళ్ళ ఇంట్లో సొమ్ము ఇస్తున్నట్లు అన్ని పథకాలకు పేర్లు పెట్టి, ప్రజా ధనం వృధా చేస్తోందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

* బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిండా సమస్యలే

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ కు ఎక్కువ విశ్వవిద్యాలయానికి తక్కువ అయినట్లు తయారు అయిందని విద్యార్థులు శ్రీ మనోహర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. యూనివర్సిటీలో కనీసం 20 శాతం కూడా రెగ్యులర్ ఫ్యాక్టరీలు లేరని, కనీస వసతులు సౌకర్యాలు మాటే లేదని చెప్పారు. ముఖ్యంగా ఉప కులపతి దారుణంగా వ్యవహరిస్తున్నారని, కులాలవారీగా విద్యార్థులను ఇబ్బందిపెడుతున్నారని వాపోయారు. ప్రశ్నిస్తే విద్యార్థులను నానా రకాలుగా బెదిరిస్తున్నారని చెప్పుకొచ్చారు.

*బలమైన విధానం తీసుకొస్తాం

ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "జనసేన ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర యువత అభివృద్ధి మీద ప్రత్యేక ప్రణాళిక ఉంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ఇష్టానుసారం దాడులు చేస్తున్నారు. విద్యాసంస్కరణలు విషయంలో విద్యను మరింత ఆధునికరించే విషయంలో ప్రభుత్వం తీరు దారుణంగా ఉంది. పెడుతున్న ఖర్చు విద్యాభివృద్ధి కీ ఉపయోగపడటం లేదు. జనసేన ప్రభుత్వంలో దీనికి ఒక విధానం తీసుకుని వస్తాం. జనవరి 12వ తేదీన రణస్థలం లో జరిగే యువశక్తి కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక, జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు ఆవిష్కరిస్తారు" అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పెదపూడి విజయ్ కుమార్ పాల్గొన్నారు.




"పవన్ కళ్యాణ్ ప్రచార వాహనానికివాడిన రంగు చట్ట విరుద్ధం"- పేర్ని నాని






## నాలోస్వరం

### ప్రజాస్వామ్యం - యువత -

ఆంధ్రప్రదేశ్ లో రాజకీయం రంగుల చుట్టూ తిరుగుతున్నది, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల ప్రచార వాహనానికి "వారాహి" అని పేరు పెట్టటం, ఎన్నికల యుద్ధానికి వారాహి సిద్ధం అనటంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వారాహి చుట్టూ, వారాహి వాహనానికి వేసిన రంగు చుట్టూ చేరి పోయాయి. "ఊళ్ళో పెళ్లికి కుక్కల హడావిడి" అన్నట్లు జనసేన అంటే మాకు లెక్క లేదంటూనే జనసేనాని, జనసేననే టార్గెట్ చేస్తూ పవన్ కళ్యాణ్ గారి సామాజిక వర్గానికి చెందిన నేతలచేత విమర్శలు చేయించడం ఒక ప్రహసనంగా మారిపోయింది. అసలు జనసేన పార్టీ చేపట్టే కార్యక్రమాల పట్ల, జనసేనాని తీసుకొనే నిర్ణయాల పట్ల, ఆయన ప్రసంగాల మీద జనసైనికుల కంటే వైసిపి పార్టీ నాయకులే శ్రద్ధ పెడతారు అనిపించకపోదు. ఆయన మాట్లాడటం ఆలస్యం వెంటనే మీడియా సమావేశాలు నిర్వహించటం, ట్విట్టర్ వేదికగా ట్వీట్లు వేయటం చూస్తుంటే ఇటువంటి ఊసుపోని రాజకీయాలు తప్ప ప్రజలకు చేసిన ఉపయోగాలు లేవు.

ఇక వారాహి వాహనం ప్రస్తావనకి వస్తే వాహనం పూర్తిగా సైనికులు యుద్ధంలో ఉపసయోగించే వాహనంలాగా కనిపిస్తుంది. భద్రతతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక లైటింగ్ సౌకర్యం, ఆధునిక సౌండ్ సిస్టం, వాహనానికి నలువైపులా సీసీ కెమెరాలు, హైడ్రాలిక్ మెట్లు వంటి అత్యాధునిక సదుపాయాలు, ప్రత్యేక వసతులతో ప్రత్యేకంగా కనిపిస్తుంది. జనసేనాని యాత్ర కోసం సిద్ధం చేసిన వాహనం యొక్క రంగు ఆలివ్ గ్రీన్ కలర్ లో వాహనం ఉందని, నిబంధనల ప్రకారం రక్షణ రంగ వాహనాలకు తప్ప ఇతర ప్రైవేట్ వాహనాలకు ఈ రంగు వాడకూడదని, రిజిస్ట్రేషన్ అవ్వదని చర్చలు, వ్యాఖ్యలు చేయడం మొదలు పెట్టారు. అది పూర్తిగా జనసేన పార్టీ అంతర్గత విషయం, వాహనానికి ఏ రంగు వేస్తే అనుమతులు లభిస్తాయో తెలియనంత అజ్ఞానంలో జనసేన పార్టీ నాయకత్వం వుండదు. పైగా అధికారం చేపట్టినప్పటి నుండి గ్రామ సచివాలయాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, రైతు భరోసా కేంద్రాలు, గోదాములు, స్మశానాలకు, సమాధులకు, ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థుల ముఖాల పై, మరుగుదొడ్లు, డివైడర్ ల మధ్య చెట్లకి, దేవాలయాలకు పార్టీ రంగుల విద్యుత్ దీపాలు, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి, జాతీయ జెండా కు పార్టీ రంగులు పులిమిన అజ్ఞానులు, రంగుల పిచ్చి నాయకులు నీతులు చెప్తున్నారు. ఇంకా పూర్తి స్థాయి లో సిద్ధం కానీ వారాహి వాహనం పై వ్యాఖ్యలు చేస్తూ తమ స్థాయిని బహిర్గతం చేసుకుంటున్నారు.

ఏది ఏమైనా మన రాజకీయ నాయకులు విలువలు లేని వ్యక్తులుగా మారిపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడేళ్లు పూర్తి అయింది. అక్కడ ఇక్కడా అప్పులు తెచ్చి ఒక్క బటన్ నొక్కి డబ్బులు వేయటం తప్ప ప్రజోపయోగ కార్యక్రమం ఒక్కటి కూడా చేయలేదు, విధానాలు లేవు విమర్శలు,బూతులుతప్ప. నిన్నటిదాకా 3రాజధానులమంత్రంనేడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాగం,. ప్రజలను మభ్య పెట్టటంలో తప్ప ఏ విషయంలోనూ స్పష్టత లేదు వీళ్ళు పమన పాలకులు. ప్రతిపక్ష పార్టీని నిర్వీర్యం చెయ్యాలి అనే అజెండాతో ఆర్థిక వనరులు మీద దెబ్బ కొడుతూ అవసరం అయితే వ్యక్తిగత, వ్యక్తిత్వం పై నిందలు వేస్తూ గడిపేయటం తప్ప ఏమీ చేయట్లేదు.

అష్ట దిక్కులను కాచే అమ్మవారిగా, లలితాదేవికి సైన్యాధిపతిగా లలితాదేవి తరఫున పోరాడేందుకే కాదు, భక్తులకు అండగా ఉండేందుకు కూడా ఒక గొప్ప యోధురాలిగా నిలిచే వారాహిదేవి దుర్గాదేవి సప్త మాతృకల్లో ఒకరు, గజ, తురగ, సైన్య బలాలు వారాహి అమ్మవారి ఆధీనంలో ఉంటాయి. దండనాథ ఆని పిలువబడే శక్తి వంతమైన వారాహి అమ్మవారి పేరును పవన్ కళ్యాణ్ గారు ఈ వాహనానికి పెట్టి ఉంటారు. వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని రంగుల పిచ్చితో ఖర్చు చేసి న్యాయ స్థానం మొట్టికాయలు వేస్తే తప్ప తీరు మార్చుకొని వేరే రంగులు వేసి రెట్టింపు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వైసీపీ పార్టీ నాయకులు వ్యక్తిగత వాహనానికి వంకలు పెడుతున్నారు. ఇలాంటి మాటలతో వారాహి కి దిష్టి తీసినట్లే. ఆటంకాలను తొలగించి అష్ట దిక్పాలకులు, అది పరాశక్తి, కొండగట్టు ఆంజనేయుడు మీ ఆశయ సిద్ధికి తోడు గా నిలిచి ఆశీర్వదిస్తారు. వారాహీ... విజయోస్తు...

## పథకాలకు పేర్లు పెట్టుకుంటే సరిపోదు. క్షేత్ర స్థాయిలో అమలు చేయాలి : జయరాంరెడ్డి

**అనంతపురం ( జనస్వరం ) :** జగనన్న గోరుముద్ద... జగనన్న ఎంగిలి ముద్ద... జగనన్న అమ్మమ్మ ముద్ద... జగనన్న చెల్లి ముద్ద... జగనన్న నాయన ముద్ద.... పథకాలకు గొప్పగా పేర్లు పెట్టుకుంటే సరిపోదు క్షేత్రస్థాయిలో సరైన క్రమంలో అమలు చేయాలని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాంరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా BC, SC, ST మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు చాలా దారుణంగా నెలకొని ఉన్నాయి, సంక్షేమ వసతి గృహాల్లో బాలికలకు మరియు బాలురకు సరైన వసతులు మెరుగైన సదుపాయాలు కల్పించలేక రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మూడు రోజుల క్రితం గుత్తి పట్టణమునందు BC బాలుర వసతి గృహంలో ఎలుకలు కొరికి దాదాపు 15 మంది బాలురు ఆసుపత్రిపాలైనారు... ఈ సంఘటన మరొక ముందే సింగనమల కస్తూరిబాయి BC బాలికల వసతి గృహంలో 160 మంది బాలికలు అస్వస్థకు గురైనారు. 60 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఈ చర్యను జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చేసి చేతులు దులుపుకొని పబ్బం గడుపుకుంటూ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం BC, SC, ST, మైనారిటీలను ఉద్ధరిస్తున్నాం అని గొప్పలు చెప్పుకొని పబ్బం గడుపుకొని కాలయాపన చేస్తుంది. క్షేత్రస్థాయిలో మెరుగైన వసతులు సదుపాయాలు కల్పించలేని హీన.. దీన.. స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. సీయం




జగన్మోహన్ రెడ్డి గారిని డిమాండ్ చేస్తున్నాం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా BC, SC, ST మైనారిటీ వసతి గృహాల్లో సరైన వసతులు మెరుగైన సదుపాయాలు కల్పించాలి. లేని పక్షాన జనసేన పార్టీ తరఫున BC, SC, ST మైనార్టీల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న గోగన ఆదిశేషు



**బాపట్ల ( జనస్వరం ) :** ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన నాయకులు గోగన ఆదిశేషు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల పట్నంలోని బేతని కాలనీలోనే ఇంటింటికి దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ రాజు ఇమ్మడిశెట్టి, మురళీకృష్ణ, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డా. మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో జనసేనపార్టీలోకి చేరిన యువకులు

**మదనపల్లి ( జనస్వరం ) :** పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీలోకి భారీ సంఖ్యలో చేరిన యువకులు, జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన డా. మైఫోర్స్ మహేష్. జనసేన పార్టీలో చేరిన 100 మంది విద్యార్థులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవ్వాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అభివృద్ధి కోసం వివిధ మదనపల్లి నియోజకవర్గంలో వివిధ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ కాలేజీలకు సంబంధించిన యువకులకు జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ డాక్టర్ మైఫోర్స్ మహేష్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. జనసేన పార్టీ 25 సంవత్సరాల భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ గారు స్థాపించారని అన్నారు. పేద ప్రజల తరపున పోరాటానికి జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ గారికి మనమందరం తోడుగా ఉండాలని ఉద్దేశంతో యువకులందరూ జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అందరూ ఏకతాటిపై నడిచి జనసేన పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరు కృషిచేసి మదనపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా జనసేన పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి



చేయాల్సిందిగా తెలియజేశారు. అలాగే త్వరలో జనసేన పార్టీ బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి అలాగే తన ఆధ్వర్యంలో జనం కోసం జనసేన పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రలు విద్యార్థులు పాల్గొని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న కార్యక్రమంలో అందరూ పాల్గొని మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు నాగేంద్ర, హర్ష, సోను, భరద్వాజ్, నరేంద్ర, నికేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరపుకోట మండలంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




**విజయనగరం ( జనస్వరం ) :** లక్కవరపుకోట మండలంలో మండల నాయకులు రామెళ్ళ శివాజీ, రావాడ నాయుడు, షేక్ ఫిరోజ్, అలమండ రాంబాబు, పిల్లా సురేష్ అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం చేయడం జరిగింది. ముందు ముందు పార్టీని ఎలా ముందుకు తీసుకుని వెళ్ళాలి గ్రామ స్థాయిలో ఎలా పార్టీ నీ బలోపేతం చేయాలి అన్న విషయాలు మీద ఈ మీటింగ్ జరిగింది.. జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ నాయకులు గొరపల్లి రవికుమార్, వేపాడ మండల అధ్యక్షులు సుంకరి అప్పారావు, పార్లమెంట్ కమిటీ ఎక్స్క్యూటివ్ మెంబర్ జొన్నపల్లి సత్తిబాబు, కొత్తవలస మండల అధ్యక్షులు నక్కరాజు సతీష్, పార్లమెంట్ ఎక్స్క్యూటివ్ మెంబర్ మల్లువలస శ్రీను, వెంకటేష్, గాలి అప్పారావు, పిల్లా రామదుర్గ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## శింగనమల కేజీబీవీకి సరుకులు అందిస్తున్న ఏజెన్సీని రద్దు చేయాలి

**అనంతపురం ( జనస్వరం ) :** సింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో డిసెంబర్ రెండవ తేదీపాయిజన్ ఫుడ్ తిని విద్యార్థులు తీవ్రత అస్వస్థతకు గురి కావడం జరిగింది. అయితే విద్యార్థులకు అందిస్తున్న ఏజెన్సీలు సరుకులు నాణ్యత లేకపోవడంతో కుళ్లిన సరుకులతో వంటలు చేయడం వల్ల మజ్జిగ విషతుల్యమై విద్యార్థులు అస్వస్థతకు గురై వాంతులు విరేచనాలు అయ్యాయి. కడుపునొప్పితో బాధపడుతూ ఆస్పత్రుల పాలవడం జరిగింది. అయితే అధికార యంత్రాంగం ఏజెన్సీని వంట మనుషులను తప్పించకుండా అధికార పార్టీ నాయకుల అండదండలతో సంబంధం లేని వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు ఏజెన్సీ వారు అందించిన నాణ్యత లేని సరుకులపై ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన వెంటనే సరుకులను సరఫరా చేయు ఏజెన్సీని మరియు అధికార పార్టీకి చెందిన వంట




మనుషులను వెంటనే తప్పించాలని అధికార పార్టీ నాయకుల ప్రోత్సలంతో కుళ్ళిన సరుకులను సరఫరా చేస్తున్నారని బాధితులు బహిరంగంగానే చెబుతున్నా విద్యార్థినులకు న్యాయం జరగలేదు. 82 మంది విద్యార్థినులు వివిధ ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. పిల్లల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఏజెన్సీ నితప్పించేంతవరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తూంటామని ఎంతవరకైనా పోరాడుతామని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి కృష్ణ, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శులు బొమ్మన పురుషోత్తం రెడ్డి, దేవరకొండ జయమ్మ, నాయకులు బందెల సాయి శంకర్, మన్నల పెద్దిరాజు, శేషు, మధు జూలకలువ, తదితరులు పాల్గొన్నారు.




## పూతలపట్టులో జనసేన పల్లెబాట

చిత్తూరు ( జనస్వరం ) : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ ఆదేశాల మేరకు జనసేన పల్లెబాట కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు పురుషోత్తం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పేరయ్య పల్లె పంచాయతీలో మండల కార్యదర్శి శ్రీమతి మహాలక్ష్మి ఆధ్వర్యంలో పలువురిని కలవడం జరిగింది. పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి తులసి, సీనియర్ నాయకులు మోహన్, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ ట్రాన్సలేటర్ పోస్టులు విడుదల చేయాలి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 202వ రోజున 43వ డివిజన్ కంషాద్ వలి దర్గా ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ గత ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కిందని, మైనారిటీలకు ప్రభుత్వం నుండి అందాల్సిన పథకాలు, రుణాల నిధులు అందట్లేదని, వక్ఫ్ ఆస్తులను కూడా నిర్వీర్యం చేసారని, ఆఖరికి చిన్న పిల్లలకు ప్రభుత్వం తరపున జరిపే ఖత్నా కార్యక్రమం కూడా జరపలేకపోయారని దుయ్యబట్టారు. ఉర్దూని రెండో అధికార భాషగా ప్రకటించి చేతులు దులుపుకొన్నారని, కానీ ప్రతి ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ వార్డు సచివాలయాల్లో నియమించాల్సిన ఉర్దూ ట్రాన్సలేటర్లను నేటికీ నియమించలేదని, కనీసం ఆ దిశగా కసరత్తు కూడా ఈ ప్రభుత్వం ప్రారంభించలేదని, ఈ అంశంలో కూడా ముస్లింలను వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. నిజంగా ఈ ప్రభుత్వానికి ముస్లిం మైనారిటీల అభ్యున్నతి పై చిత్తశుద్ధి ఉంటే తక్షణం అన్ని ప్రభుత్వ శాఖలకు ప్రతి కార్యాలయంలో ఉర్దూ ట్రాన్సలేటర్ పోస్టులను విడుదల చేయాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వాలంటూ నెల్లూరులో జనసైనికుల ర్యాలీ



నెల్లూరు ( జనస్వరం ) : పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఫలాలు అందరికీ అందరికీ అందాలన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సిద్ధాంతాన్ని, సత్యం అహింస అనే ఆయుధాలుగా స్వరాజ్యం సాధించిన బాపూజీ స్ఫూర్తితో ప్రజా సమస్యల్ని పరిష్కరించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరుస్తాం అంటూ గునుకుల కిషోర్ ఆధ్వర్యాన జనసేన టీం ర్యాలీ చేశారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ అధ్యక్షులు కంతర్ సమక్షంలో 50 మంది ముస్లిం మైనారిటీలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడానికి రావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా వారికి VRC గ్రౌండ్లో పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ చేస్తున్న, చేయబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. తదనంతరం రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి ర్యాలీగా జనసేన పార్టీ చేస్తున్న కార్యక్రమాలను తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఎలా ఉంటుందో, ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ పోకడలను, దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేస్తూ వెళ్లి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన టీం పూసల మల్లేశ్వరరావు, అలేఖ్, రాజా, కందర్, అమీన్, మనీషా, హేమంత్ మౌనిష్, వర, బన్నీ, సుబ్బు, హరి, దౌలాలి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్

**కదిరి ( జనస్వరం ) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన జనబాట కార్యక్రమం కదిరి టౌన్ 34 వ వార్డు నందు జరిగిన కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ పాల్గొన్నారు. వారికి స్థానికులు రోడ్లు, వీధిదీపాలు, కాలువలు లేవని, అడగడానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే, స్థానిక కౌన్సిలర్ ఎన్నికల సమయంలో వచ్చినారు కానీ ఇంతవరకు మా కాలనీ లోకి రాలేదని స్థానిక ప్రజలు తెలిపారు. ఇక్కడ పాములు ఎక్కువగా తిరుగుతుంటాయని నెల క్రిందట పాము కరచే ఒక ఆమె హాస్పిటల్ పాలు అయిందని రోజు ఏదో ఒక ఇంట్లోకి పాములు వస్తూ ఉంటాయని చెట్లు కంపలు ఎక్కువ అని వాటిని శుభ్రపరిచేవారు లేరని అన్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోవట్లేదు అని వాపోయారు. ఇక్కడ కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ వీధి దీపాలు లేవని తెలియజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని అలాగే మీ సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వారు ఒక నెల లోపల అధికారులు కానీ, స్థానిక ఎమ్మెల్యే గాని తీర్చకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తామని చెప్పారు. కాలనీలో వీధి దీపాలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కేవలం వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తూ ఉందని వారి సమస్యల గురించి పట్టించుకోవట్లేదని, ఇది ఇలాగే కొనసాగితే తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని వారు తెలియజేశారు. ఈ వార్డులోని కాలనీల సమస్యలు తీర్చే అంతవరకు జనసేన పార్టీ కాలనీవాసులకు తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ అలీ, రామాంజనేయులు, తిరుపతేంద్ర, టౌన్ అధ్యక్షులు చలపతి, మండల అధ్యక్షులు మహేష్, kv రమణ, చౌదరి, కుటాల లక్ష్మణ్, 34 వ వార్డు కమిటీ అధ్యక్షులు హరిబాబు, రాజ, చంద్రశేఖర్, సాయికుమార్, గుంతా ప్రతాప్, నరసింహులు, నరేష్, కిరణ్, గణేష్, నరసింహులు, చెన్నకేశవులు, షాను, ఆది, లోకేష్, సాయిప్రియ, ఫయాజ్, శ్రీనివాసులు, భాస్కర్, చక్రధర, రాజేంద్రప్రసాద్, ముజీబ్, హరీష్, ఇనూద్దీన్, వంశీ, వెంకటరమణ, రెడ్డిరాయల్, రమేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## నరవ గ్రామంలో జనసేన పార్టీ బూత్ కమిటీల నియామకం

**పెందుర్తి ( జనస్వరం ) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు గళ్ళ శ్రీనివాస్, వబ్బిన జనార్దన శ్రీకాంత్ ఆధ్వర్యంలో 75,76,77,78 బూత్ లకు కమిటీ నియామకం చేయడం జరిగింది. గళ్ళ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రోజు రోజుకి జనసేన పార్టీని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని, దాన్ని మనం అందరం కలిసికట్టుగా ప్రజలకు భరోసా కల్పించి ఓటర్స్ గా మార్చి పవన్ కళ్యాణ్ గారి ముఖ్యమంత్రి ని చేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. గ్రామంలో ఏటువంటి సమస్య ఉన్న జనసేన పార్టీ వద్దకు తీసుకొని వస్తే సాయి శక్తుల వాటిని తీర్చి ప్రజలకు భరోసా కల్పిద్దామని మాట్లాడడం జరిగింది. శ్రీకాంత్ గారు మాట్లాడుతూ తక్కువ టైంలో నరవ గ్రామంలో ఉన్న జనసేన పార్టీ సభ్యులు మీటింగ్ రావడాని అభినందిస్తున్నాను, ఈరోజు జరిగిన మీటింగ్ జనసేన పార్టీ అభివృద్ధికి ఒక ప్రణాళిక మీరందరూ కూడా మీ యొక్క అభిప్రాయాలు చెప్పడం వలన మన గ్రామంలో పార్టీ అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అరాచక పాలన ఆగాలంటే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ముఖ్యమంత్రి అవ్వడం మాత్రమే పరిష్కారం అని, ప్రతి బూతుకి 6 సభ్యులను నియమిస్తూ వారికి 1 పరిశీలకున్ని నియమించడం జరిగింది. ఈ విధంగా 4 బూతులకు 28 సభ్యులను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన సభ్యులను కూడా గుర్తించి మిగతా కమిటీలు వేయడం జరుగుతుంది అని, పెద్దలు చెప్పినట్లు బూత్ కమిటీ మెంబర్స్ ప్రాముఖ్యత చాలా ముఖ్యం కావున బూత్ కమిటీలో ఉన్న సభ్యులందరూ అభినందనలు తెలియజేసుకుంటూ మీరందరూ జనసేన పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని కోరుకుంటూ ఈ నరవ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గన్రెడ్డి అశోక్ కుమార్, గంగ్రెడ్డి చిన్నారావు, శ్రీను, బొడ్డు నాయుడు, బొండాల రవి బాబు, రాడి పెంటారావు, గవర శ్రీను, నరవ సతీష్, నరవ రమేష్, గణేష్, జర్రిపోతుల నర్సింగరావు, గిరి, అచ్చుతరావు, పట్నాల కోటి, మునస రాజు, మరియు జనసైనికులు పాల్గొన్నారు.



### దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం

**ఆత్మకూరు ( జనస్వరం ) :** పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, ఈరోజు 33వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏ.సి.ఎస్.ఆర్. కాలనీ, వందూరుగుంట ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజా బాట సాగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు.

### దివ్యాంగులను అవమాన పరుస్తున్న జగన్మోహన్ రెడ్డి : గోగన ఆదిశేషు



**బాపట్ల ( జనస్వరం ) :** జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికాముఖంగా మాట్లాడుతూ జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66 వర్ధంతి ఘన నివాళులు తెలియజేసామని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను అవమాన పరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్న దివ్యాంగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నాలుగుసార్లు డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాలకు రాకుండా దివ్యాంగులను అంటరాని వాళ్ళలాగా చూస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఓటుతోనే 2024లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, కుంటా సూరయ్య పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గారికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి : జానీ మాస్టర్

**నెల్లూరు ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వండి జనసేన పార్టీని గెలిపించండి అనే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు సిటీ స్థానిక 51 డివిజన్ కార్యకర్తలను ఉత్తేజ పరచడానికి గునుకుల కిషోర్ ఆహ్వానం మేరకు కపాడిపాలెం విచ్చేసిన జానీ మాస్టర్ కేరింతల అభిమానుల మధ్య సభ కోలాహలం గా జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కట్టె కాలే వరకు పవన్ కళ్యాణ్ గారి అభిమానినే, పవన్ కళ్యాణ్ గారు అంటే చాలా చాలా ఇష్టం. మా కేరీర్ ఎదుగుదలో వారు, వారి కుటుంబం చాలా సహాయం చేశారు. చిన్ననాటి నుంచి ఈ ప్రదేశాల్లో చాలా వరకు తిరిగాను. నెల్లూరు




నుంచి వెళ్లి ప్రపంచవ్యాప్తంగా అభిమానం సంపాదించినందుకు గర్వపడుతున్నాను. పవన్ కళ్యాణ్ గారు అనుకున్నది నెరవేరాలి కిషోర్ మరియు అతని టీం ని అభినందిస్తున్నానని అన్నారు. జనసేన స్థానికంగా ఏదైనా సమస్యలు ఉంటే వారితో మీరు తెలుపవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ... కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదానికి మంచి ఉదాహరణ జానీ భాయ్ జీవితం. నెల్లూరు నుంచి వెళ్లి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు సొంతం చేసుకున్న ఆయన కృషి అభినందనీయం. ఎప్పుడు జనసేన పార్టీ తరపున కార్యక్రమాలకు ఆహ్వానించినా ఒక్క క్షణం ఆలోచించకుండా మాకు ప్రత్యక్షమయ్యే మంచి మనసున్న జానీ భాయ్ కి అంతా మంచి కలగాలని కోరుకుంటున్నాను. ఆయన చెప్పినట్లుగానే పవన్ కళ్యాణ్ గారు అంటే మాకు కూడా చాలా చాలా ఇష్టం అభివృద్ధి జరగాలంటే పవన్ కళ్యాణ్ గారిని అధికారంలోకి తీసుకెళ్లాలి జనసేన పార్టీని గెలిపించాల్సిందిగా కోరుతున్నానని తెలిపారు..

## బలహీన వర్గాలకు మరియు వికలాంగులకు అన్ని రంగాలలో జనసేన తోడ్పాటు : రామా శ్రీనివాస్

**రాయచోటి ( జనస్వరం )** : డైట్ ఉన్నత పాఠశాలలో జరిగిన వికలాంగుల దినోత్సవం శుభ సందర్భంగా అన్నమయ్య జిల్లా జనసేనపార్టీ నాయకులు రామా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి రాగానే బడుగు బలహీన వర్గాలకు మరియు వికలాంగులకు అన్ని రంగాలలో తోడ్పాటు, చేయూత ఇస్తామని వికలాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ప్రజలు విసిగిపోతున్నారని, వైసీపీ ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్లు తొలగించడంపై ఆయన మండిపడ్డారు... ఈ కార్యక్రమంలో వికలాంగులు ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.




## ఎమ్మెల్యే ఇంటి పట్టాలు ఇచ్చిన ఇళ్ల స్థలాలు చూపించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జనసేన నాయకులు

**అనపర్తి ( జనస్వరం )** : పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే గారు చేతుల మీదుగా లబ్ధిదారులకి పట్టాలు ఇవ్వటం జరిగింది. పట్టాలు పంపిణీ కార్యక్రమంలో నెల రోజుల్లో మీకు ఇళ్ల స్థలాలు చూపిస్తామని ఎమ్మెల్యే గారు చెప్పడం జరిగింది. ఆరు నెలలు గడిచిన లబ్ధిదారులకి స్థలం ఎక్కడ ఉందో చూపించలేదని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెదపూడి మండలం పెదపూడి గ్రామంలో కలెక్టర్ గారు స్పందన కార్యక్రమంలో లబ్ధిదారులకి స్థలం వెంటనే చూపించాలని అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు నియోజకవర్గం సమన్వయకర్త రావడ నాగు గారు ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచు మూర్తి గంగ, అడపా వాసు, తిపిరిశెట్టి పనింద్ర, రాజు, పుట్టకొండ రాజు, రవి, సతీష్ సింహాసనం పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల అమలుకు కృషి చేద్దాం : చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం ( జనస్వరం ) : పట్టణంలోని భారతదేశ ఉన్నతి కోసం దళితుల హక్కు కోసం అవిరళ కృషిచేసి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఒక యుగపురుషుడు మరణం లేని వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : గుంటూరు జనసేన నాయకులు

**గుంటూరు, (జనస్వరం)** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేనపార్టీ జనరల్ సెక్రటరీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ ఒక యుగపురుషుడు, మరణం లేనటువంటి వ్యక్తికి వర్ధంతి చేస్తున్నాము. కానీ వాస్తవానికి వర్ధంతి లేని వ్యక్తి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఈ దేశంలో అలాంటి మహానుభావుడు పుట్టటం మనము అదృష్టంగా భావించాలి. ఆ మహానుభావుడు రచించిన రాజ్యాంగంలోనే ఈ రోజుకు కూడా యావత్ భారతదేశం ముందుకు వెళ్ళడానికి కారణం అవుతుంది.ఆయన చెప్పిన సూక్తులు తూచా తప్పకుండా మనం పాటించాలి అంతేకానీ జన్మదినాలకు, వర్ధంతులకు దండలు వేసి నివాళులు అర్పించడం కాదు అని ప్రతి ఒక్కరూ గమనించాలి. ఆయన బతికి ఉన్నప్పుడు చెప్పారు నేను చనిపోయిన తరువాత నా విగ్రహాలు పెట్టి విగ్రహారాధనలు చేయవద్దు నేను చెప్పినవి ఆచరించి ఈ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. జనసేన పార్టీ నుంచి రాష్ట్ర ప్రజలకు మేము చెప్పేది ఒక్కటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణిద్దాం అప్పుడే వారికి నిజమైన నివాళులు మనము ఇచ్చిన వాళ్ళము అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర నాయకులు, కార్పొరేటర్లు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను మోసం చేస్తున్న జగన్ రెడ్డి : నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 34వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జమ్మలపాలెం, వందూరుగుంట ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగింది. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. సందర్భంగా ఈ సందర్భంగా ఆత్మకూరు పరిధిలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ ఆవేదనను తెలియజేయడం జరిగింది. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ఏరు దాటిన తర్వాత తెప్ప తగలబెట్టిన చందంగా, ఇప్పుడు ఉద్యోగుల మెడపై కత్తి వేలాడదీసే విధంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల దొంగ డ్రామాలు ఆడడం సమర్థనీయం కాదని, ఈ ఉద్యోగులకు అండగా జనసేన పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



## వర్తమాన సమాజం అంబేద్కర్ ఆశయాలను అవగతం చేసుకోవాలి : వాసగిరి మణికంఠ

గుంతకల్లు ( జనస్వరం ) : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని స్మరించుకుంటూ గుంతకల్ పట్టణం బెంజ్ కొట్టాల అంబేద్కర్ యూత్ మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ గారు మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే మనం ఇంత స్వేచ్ఛగా బతకడానికి కారణం అంబేద్కర్ లాంటి మహనీయుడని , భారతీయ సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థలో అట్టడుగున ఉన్న వర్గాలను సైతం చట్టసభల వైపు నడిపించేలా ప్రతి ఒక్కరికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చారు. వర్తమాన సమాజం మన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని, రాజ్యాంగ రచన కోసం ఆయన ఎంతగా శ్రమించారో తెలుసుకోవాలని, అణగారిన వర్గాల ఉన్నతి కోసం చర్చల్లో తన అభిప్రాయాన్ని ఎంత బలంగా వినిపించేవారు ఈ తరం యువత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆయన ఆశయాలను అవగాహన చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, పామయ్య, రమేష్ రాజ్, మంజునాథ్, రామకృష్ణ, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, గంగాధర్, అనిల్ కుమార్ అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు ధనరాజ్ బెంజ్ కొట్టాల అంబేద్కర్ యూత్ వినోద్, రాజశేఖర్, శంకర్, రవికుమార్, సుమన్, మను తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలను పణంగా పెట్టి మనుషుల ప్రాణాలను కాపాడే వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలి

**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : విష సర్పాలు కనపడితే ఆమడ దూరంలో పరిగెత్తే వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ వాటిని చంపడం నెరమంటూనే సమాజంలో ప్రజలు పాటించే జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న గోనెగండ్ల మండల కేంద్రానికి చెందిన పాముల అజీజ్ అక్బర్ సేవలను వెలకట్టలేమని అలాంటి వారి సేవలు కొనసాగేలా ప్రభుత్వం గుర్తించి రక్షణ కిట్లు పంపిణీ చేసి ప్రోత్సహించాలని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తెలిపారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం రోజు అజీజ్ అక్బర్ లను శాలువతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పం ఏదైనా విషపూరితమేనని భావించి పాముకాటుకు గురైన వారు భయనికే ప్రాణాలు కోల్పోతున్నారని గ్రహించి ఎవ్వరు పాముకాటు వలన ప్రాణాలు కోల్పోరాదనే గొప్ప లక్ష్యంతో ప్రజలకు విషసర్పాల గురించి అవగాహన కల్పిస్తూ వారి ప్రాణాలను పణంగా పెట్టి జనవాసాల్లో కనపడే పాములను పట్టుకొని అడవుల్లో వెళ్లి వదిలేయడం చాలా కష్టసాధ్యం కాని ఎవరి దగ్గర ఏమి ఆశించకుండానే వారి ప్రాణాలకు రక్షణ లేదని తెలిసిన ప్రజల ప్రాణాలను రక్షించాలనే తపనతో ఎంతో అనుభవపు మెలకువలతో విష సర్పాలను అవలీలగా పట్టుకొనే అజీజ్ అక్బర్ లాంటి వారిని ప్రభుత్వం గుర్తించి రక్షణ పరికరాలు పంపిణీ చేసి అదుకోవాలన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే సామాన్య ప్రజలు పాముకాటు భారిన పడి మరణించే వారి సంఖ్య తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి సేవలను ప్రశంసిస్తూనే విష సర్పాలు పట్టే సమయంలో ఖచ్చితంగా రక్షణ వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, మాలిక్, రవికుమార్, మల్లి, వెంకటేష్, మునాఫ్, మబ్బాషా, ఇబ్రహీం,వినోద్, సాధిక్,పులికొండ, మహమ్మద్, ఖాసీంవలి, పాల్గొన్నారు,



## దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం : నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, ఈరోజు 33వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏ.సి.ఎస్.ఆర్. కాలనీ, వందూరుగుంట ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజా బాట సాగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో,ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, సురేంద్ర, నాగరాజు, భాను, పవన్, అనిల్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం పట్టణంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**కళ్యాణదుర్గం ( జనస్వరం )** : పట్టణంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో జనసేన పార్టీ బలోపేతం కొరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా కృషిచేయాలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జనసేన పార్టీ వాల్ పోస్టర్లు విడుదల చేసి, గ్రామస్థాయిలోకి జనసేన పార్టీ విధివిధానాలను ప్రజలకు తెలియజేసే విధంగా పోస్టర్లు గ్రామాలలో అతికించడం జరుగుతుంది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరూ ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం గాని, లేని సామాన్య వ్యక్తుల నుంచే నాయకులను తయారు చేయాలనే పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలు ప్రకారం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా అనంతపురం జిల్లా జనసేన జాయింట్ సెక్రెటరీ బాల్యం రాజేష్ తెలియజేశారు. అదేవిధంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పలువురు జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బాల్యం రాజేష్, రమేష్, చంద్రమౌళి, జయకృష్ణ, ఆంజనేయులు, కాంత రాజ్, వంశీ, జాకీర్, జనసేన వీర మహిళలు షేక్ తార మమత త్రివేణి, రాఘవేంద్ర, రామలింగ, ముక్కన్నా, పవన్, మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## ఆచంటలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నివాళులు

ఆచంట ( జనస్వరం ) : డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని జనసేనపార్టీ గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి ఆధ్వర్యంలో జనసైనికులు వల్లూరు గ్రామ సంత మార్కెట్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమం లో జనసేనపార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ కు బంగారు బాటలు వేసిన మహనీయులు అంబేద్కర్ అని, ఎన్నేళ్లయినా భారతదేశ ప్రజల గుండెల్లో



జీవించి ఉండే వ్యక్తి భారతరత్న డా బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు,పంపన శ్రీనివాస్,సరిపల్లి వెంకటేశ్వరావు, తోట సాయిబాబా, మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తాం : విసినిగిరి శ్రీనివాసరావు



**విజయనగరం ( జనస్వరం )** : జనసేనపార్టీ నాయకులు, చీపురుపల్లి జనసేన మండల అధ్యక్షుడు విసినిగిరి శ్రీనివాసరావు చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో పర్యటించి,ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ ప్రజలకు మేలుచేస్తున్న కార్యక్రమాలు,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భావజాలాన్ని తెలియ పరుస్తూ, గ్రామంలో ఉన్న ప్రజలను కలుసుకొని వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలు అవుతున్నాయా లేదా అని ఆరాతీశారు. ఈ క్రమంలోనే బతేన అప్పయ్య, కొయ్యన లక్ష్మమ్మ అనే వృద్దులకి వారు పెన్షన్ తీసుకొనే అర్హత ఉండి కూడా వాళ్ళకు ప్రభుత్వం పెన్షన్ నిలిపివేయడాన్ని గుర్తించామని, వారిరువురూ జీవనాధారం లేకుండా నడవలేని పరిస్థితుల్లో ఉన్నా పెన్షన్ ఇవ్వకపోవడం అన్యాయమని, వారిరిరువురికీ జనసేన పార్టీ తరుపున సహాయం అందిస్తామని అన్నారు.

## ఏలూరు జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నివాళులు

**ఏలూరు ( జనస్వరం )** : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతి సందర్భంగా ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించిన పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు నేడు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు మాత్రం మన మదిలో చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. ఆయన బాటలోనే పయనిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని మనం ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఆ




మహానుభావుడు భౌతికంగా లేనప్పటికీ వారు అందించిన రాజ్యాంగ స్ఫూర్తి ఈ రోజున భారతదేశంలోని ప్రజలందరూ కూడా వివిధ వర్గాలుగా జీవిస్తున్నారు.. ఆ రాజ్యాంగ ఫలాలే ఈ రోజున ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నాయి అని అన్నారు.. వారు ఇచ్చిన రాజ్యాంగం అమలయ్యే విధంగా ప్రజలందరూ కూడా సమాన హక్కులు కలిగే విధంగా జనసేన పార్టీ నుండి స్ఫూర్తి తీసుకోవాలని అందరూ దానికీ అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆ మహానుభావుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ జనసేన నాయకులు శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మార్వో గుబ్బల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఉపాధ్యక్షుడు బొత్స మధు, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జనసేన రవి, కార్యనిర్వహక కార్యదర్శి గొడవర్తి నవీన్, కార్యవర్గ సభ్యులు బొండా రాము నాయుడు, కోశాధికారి పైడి లక్ష్మణరావు జనసేన పార్టీ నాయకులు రెడ్డి గౌరీ శంకర్, కందుకూరి ఈశ్వరరావు, నిమ్మల శ్రీనివాసరావు, వల్లూరి రమేష్, వేముల బాలు, అగ్గాల శ్రీనివాసరావు, బొద్దాపు గోవింద్, వీర మహిళలు తుమ్మపాల ఉమాదుర్గ,కోలసుజాత తదితరులు పాల్గొన్నారు..

## జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బి.పి మరియు షుగర్ పరీక్షలు



విశాఖపట్నం (జనస్వరం) : వైజాగ్ సౌత్: జనసేన దక్షిణ నియోజకవర్గ నాయకులు గోపికృష్ణ జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖపట్నం, దక్షిణ నియోజకవర్గం, 33వ వార్డు, కొత్త అమ్మవారి గుడి, అమ్మవారి వీధిలో ఉచిత బి.పి మరియు షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# బీసీల వెన్నుపూస విరిచిన బీసీ వెన్నుపోటు దారుడు సీఎం జగన్ : పోతిన మహేష్

- బీసీలను బిచ్చగాళ్ళుగా మార్చి జయహో బీసీ అని నాటకాలు ఆడుతున్నారు.
- బీసీల హృదయంలో సీఎం జగన్ కు స్థానం లేదు.
- బీసీ సంక్షేమశాఖ అనాధ సంక్షేమ శాఖగా మారిపోయింది.
- జయహో బీసీ సభలో పాల్గొన్నది బీసీలు కాదు.
- సీఎం జగన్ కు వారి సొంత సామాజిక వర్గంపై ఉన్న ప్రేమ బీసీలపై లేదు.
- బీసీలకు ఒక్క కొత్త పథకమైన ప్రకటించారా?
- బీసీలకు మాటల్లో వాటాలిస్తూ చేతల్లో మోసం చేస్తున్నారు.
- 56 బీసీ కార్పొరేషన్ లు జగన్ భజన చేయడానికే.
- కుల చేతివృత్తులను నిర్వీర్యం చేశారు




విజయవాడ, (జనస్వరం) : పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ మాట్లాడుతూ జగన్ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, వెనుకబడిన కులాలే వెన్నుముక అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తూ బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16,800 మంది బీసీలను అధికారానికి దూరం చేసి బీసీల వెన్నుపూస విరిచిన బీసీ వెన్నుపోటు దారుడు జగన్ అని, జగన్ పాలనలో బీసీలు ఓడిపోయారు. కుల చేతివృత్తులు నాశనమై ఆదరణ లేక మనుగడ సాగించలేక చతికిలపడి ఓడిపోయారని, బీసీల బడ్జెట్ను 4 ఏళ్ళ లో 25000 కోట్లు పక్కదారి పట్టించి బీసీల జీవితాలను అతలాకుతలం చేసిన వ్యక్తి సీఎం జగన్ అని, బీసీ మహిళలంటే జగన్ కు చులకన అందుకనే పెళ్లి కానుక పథకం, విదేశీ విద్య, విద్యోన్నతి ఐఎఎస్, ఐపీఎస్ కోచింగ్ పథకాలను రద్దు చేశారని ,బీసీలకు ఒక్క కొత్త పథకమైన జగన్ ప్రకటించారఅని ?. సీఎం జగన్ ఒక సామాజిక వర్గానికి ముఖ్యమంత్రుల వ్యవహరిస్తున్నారని, బీసీలను మాత్రం బానిసల్లా చూస్తున్నారని, రాష్ట్రంలో ఒక్క బీసీ భవన్ నిర్మాణమైన చేపట్టారా 139 బీసీ కులాల్లో ఒక్క సామాజిక వర్గానికైనా కమ్యూనిటీ భవన్ నిర్మాణం చేపట్టారని, నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీ అని మాటల్లో వాటాలిస్తూ చేతల్లో మోసం చేస్తున్న మాయగాడు సీఎం జగన్ అని, సీఎంకు తన సామాజిక వర్గం మీద ఉన్న ప్రేమ అభిమానం వారి పట్ల ఉన్న విలువ బీసీలపై లేదని, అందుకనే పనికిరాని పదవులు బీసీలకు అధికారం ఆర్థిక బలం బడ్జెట్ అన్న పదవులు తన సొంత సామాజిక వర్గం వారికి ఇచ్చారని, 56 బీసీ కార్పొరేషన్ లో కేవలం జగన్ భజన చేయడానికి పనికొస్తున్నాయని, 56 బీసీ కార్పొరేషన్లకు బిక్షగాళ్లకు చిప్పలో చిల్లర వేసిన విధంగా ఒకటి రెండు లక్షల కేటాయించి ఇంత దారుణంగా అవమానిస్తారా అని?. నిధులు విధులు లేని 56 బీసీ కార్పొరేషన్ లో ఎందుకు అని బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రంలో అనాధ సంక్షేమ శాఖ గా మారిపోయిందని, బీసీల అభివృద్ధి సంక్షేమం గురించి కనీసం ఒక్క నిమిషమైనా ఆలోచించే అధికారం మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణకి లేదని, ఆయనకి నిత్యం ఇతర పార్టీలపై విమర్శలు చేయడానికి జగన్ ని పొగడ్డానికి తప్ప ఆయనకి వేరే బాధ్యత లేదని, నిజంగా జగన్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రతి బీసీ కుటుంబానికి ఉద్యోగం ఉపాధి కల్పించాలని, ఈ బోడి నవరత్నాలతో ఎవరికీ పనిలేదని, నవరత్నాల వల్ల ఒక్క బీసీ జీవితం కూడా అభివృద్ధి చెందలేదని, బీసీ విద్యార్థుల మెడపై కత్తి పెట్టి ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తూట్లు తోట్లు పొడిచి బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసి పొమ్మనకుండానే పొగ పెట్టి బీసీ ఉన్నత విద్యను అభ్యసించే తల్లితండ్రులను అప్పులు పాలు చేసిన ఘనత సీఎం జగన్ దే అని, జగన్ పాలంలో బీసీల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని, కుల చేతివృత్తుల ధ్వంసం అయ్యాయి వారికి ఆకలి దరిద్రం వలసలు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని, సీఎం జగన్ బీసీల గ్రామస్థాయి నాయకత్వాన్ని చంపేస్తున్నారు. 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలు సర్పంచులుగా కూడా ఉండద్దని జగన్ అడ్డుకోవడం దుర్మార్గంమని, బీసీల అంటే జగన్ ఎందుకింత వ్యతిరేకత సమాధానం చెప్పాలని, బీసీల ఆధీనంలో ఉన్న ఎనిమిది వేల ఎకరాల అసైన్డ్ భూములను జగన్ ప్రభుత్వం లాక్కొని సెంటు భూమి పథకానికి మళ్ళించారని, బీసీలను భూమిలేని పేదలుగా మార్చి బానిసలుగా తయారు చేస్తున్నది జగన్ కాదా అని ? సబ్ ప్లాన్ నిధులు 35 వేల కోట్ల రూపాయలు దారి మళ్ళిన మాట నిజం కాదా అని, జయహో బీసీ సభ నిర్వహించే సత్తా బీసీ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మంత్రులకు, చైర్మన్ లకు లేదు కేవలం విజయసాయిరెడ్డి కే ఉందా అంటే బీసీలను ఎంత హీనంగా చూస్తున్నారో బీసీలు అర్థం చేసుకొని జగన్కు సరైన సమయం లో బుద్ది చెప్పాలని, ఈరోజు సభలో పాల్గొన్నది బీసీలు కాదని , విజయవాడ నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి 500 రూపాయలు బిర్యాని ఆశ చూపించి సభకు తీసుకొచ్చారని, కెపాసిటీ 25 వేల మంది మాత్రమే 86,000 మందికి ఎలా సర్దుబాటు చేస్తారని, అంబేద్కర్ మహనీయులు లాంటి వారితో జగన్మోహన్ రెడ్డి కి పోలికా? అని, సంఘసంస్కర్తని ఆర్ కృష్ణయ్య కొనియార్డం చాలా దుర్మార్గంమని, బీసీలను అన్ని రకాలుగా మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహిఅని, "నెవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్" బీసీలను ఇంతలా మోసం చేసే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి వ్యక్తి మరొకరు ఉండరని, బీసీల హృదయంలో జగన్ కి స్థానం లేదని, బీసీల వెన్నుపోటు దారుడుగా, బీసీల ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని మహేష్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, నగర సంయుక్త కార్యదర్శి సాబింకర్ నరేష్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణే 2024 లో ముఖ్యమంత్రి : జనసేన రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ రామచంద్ర రావు

**విజయనగరం ( జనస్వరం )** : వచ్చే ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణే రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ రామచంద్రరావు ఆకాంక్షించారు. విశాఖలోని ఆ పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర లీగల్ సెల్ ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. కొత్తగా ఏర్పాటైన లీగల్ సెల్ను ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ లోగోను ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటూ వారిపై ఉన్న కేసులపై పోరాడడమే లీగల్ సెల్ ముఖ్య ఉద్దేశ్యమని వక్తలు పేర్కొన్నారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్లతో జనసెన లీగల్ సెల్ అనుసంధానంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల నుంచి జనసేన పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు హాజరై తమ అభిప్రాయాల్ని వెల్లడిరచారు.

**అనుబంధ సంఘాలు భాగస్వామ్యం కావాలి :**

ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ అనుబంధ సంఘాలన్నీ పార్టీని బలోపేతం చేసేలా పార్టీ నిర్మాణంలో కూడా భాగస్వాములు కావాలన్నారు. పార్టీ అధినేత పవన్ విశాఖ విచ్చేసినప్పుడు ఇక్కడి



విమానాశ్రయంలో జరిగిన సంఘటన నేపథ్యంలో నమోదైన అక్రమ కేసుల్ని కోర్టుల్లో ఏ విధంగా నివృత్తి చేసుకోవచ్చో న్యాయవాదులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా అధ్యక్షుడు దోల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లీగల్ సెల్ అనేది పార్టీకి రక్షణ కవచం కావాలన్నారు. అందుకే పార్టీ అధినేత ఈ లీగల్ సెల్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. శ్రీకాకుళం, విశాఖ జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కావాలన్నారు. తాము కూడా ఆ దిశగానే ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర డాక్టర్స్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, కిరణ్, తూ.గో జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, శ్రీకాకుళం అధ్యక్షుడు ఫల్గుణ రావు, విశాఖ లీగల్ సెల్ అధ్యక్షురాలు ఎర్రా రేవతి వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

## అకారణంగా తొలగించిన పింఛన్లపై వార్డు సచివాలయంలో పరిశీలన

**నెల్లూరు సిటీ, (జనస్వరం)** : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 205వ రోజున 43వ డివిజన్ పి.ఎన్.ఎం. స్కూల్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇంటింటికీ పర్యటిస్తున్న సమయంలో పలువురు మహిళలు, వృద్ధులు తమ సామాజిక పింఛన్లను అకారణంగా తొలగించిన తీరుని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వార్డు సచివాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా తమ సమస్య తీరడం లేదని వివరించారు. దీంతో బాధితులతో కలిసి కేతంరెడ్డి సంబంధిత వార్డు సచివాలయాన్ని సందర్శించారు. అధికారులతో పింఛన్ తొలగింపునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల విభజన వంటివి ప్రభుత్వం చేతిలో ఉండి కూడా ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. జనసేన డివిజన్ నాయకులకు ఈ పింఛన్ల తొలగింపు అంశాన్ని వారం పాటు పరిశీలన చేయాలని, బాధితులను గుర్తించి సచివాలయంతో సంప్రదింపు జరిపి పరిష్కారం దిశగా అధికారులను కోరాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే వారం రోజుల తరువాత ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి.సిల గర్జన కాదు, రాజకీయ గర్జన అని విమర్శించిన చీపురుపల్లి జనసేన నాయకులు

**చీపురుపల్లి ( జనస్వరం )** : జనసేన నాయకులు తుమ్మగంటి సూరినాయుడు మాట్లాడుతూ విజయవాడ లో జయహో బి.సి సభ ఏ ఉద్దేశ్యంతో పెట్టారని ధ్వజమెత్తారు. బి.సి ఓటు బ్యాంక్ గా వాడుకున్నారు తప్ప, ఉన్నత పదవులు ఏవరికి ఇచ్చావ్ జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. నీ కాళ్ళు కింద ఉండే పదవులు తప్ప, ఏమి న్యాయం చేశావని నిలదీశారు. బి.సి లకి. ఇది బి.సిల గర్జన కాదు, రాజకీయ గర్జన అని విమర్శ చేశారు. 2023 లో ఎలక్షన్ కి తొందర పడుతున్నారు కనుక మీరు బి.సి గర్జన, రాజధాని గర్జన అని నాటకలు అడుతున్నారు అని విమర్శ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దాల రామచంద్ర రాజు, దమరాసింగి ఆదినారాయణ, నాయుడు జనసేన, రమేష్ పాల్గొన్నారు.



## జాబ్ క్యాలెండర్ ప్రకటనలకే పరిమితం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు ( జనస్వరం )** : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 204వ రోజున 43వ డివిజన్ కంషాద్ వలి దర్గా సచివాలయ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి పోరాదతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. 2019 లో అధికారంలోకి వచ్చి 2020, 2021 లలో బులుగు, పచ్చ రంగులతో ఆకర్షణీయంగా డిజైన్ చేసి ప్రతి పత్రికలో ప్రకటనలు ఇచ్చారని, కానీ ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేకపోయారు అని దుయ్యబట్టారు. గ్రూప్ 1, గ్రూప్ 2 కోసం కోచింగ్ తీసుకుంటున్న ఉద్యోగ అభ్యర్థుల వయస్సు అయిపోతోంది కానీ ప్రభుత్వ తీరు మారటం లేదన్నారు. ఇంకో నెలలో నూతన సంవత్సరం జనవరి నెల రాబోతోందని, మరో ఆకర్షణీయమైన పేపర్ ప్రకటనని చూపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని అన్నారు. ఈ డ్రామాలు నిరుద్యోగులు అందరూ గ్రహించారని, వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారులు, పాడుపడిపోయిన వంతెనలకు మరమత్తులు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు




**రాజంపేట ( జనస్వరం )** : అన్నమయ్య జిల్లా, జాయింట్ కలెక్టర్ గారికి జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ టి.సుండుపల్లి మండలంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు టి.సుండుపల్లె మండల పరిధిలో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా వంతెనలు అక్కడక్కడా పాడుపడిపోయి ఉన్నాయి. దీని వలన వాహనదారులు అనేక ఇబ్బందులు పడటమే కాకుండా, అనేక ప్రమాదాలు కూడా జరుగుచున్నవి. దీని వలన ప్రాణనష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. అన్నమయ్య జిల్లా మొత్తం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. దీని వలన స్కూలు పిల్లలు సకాలంలో స్కూళ్ళకు వెళ్ళలేక, పేషెంట్లు, వృద్ధులు, గర్భిణీలు సకాలంలో ఆసుపత్రులకు పోలేక ఇలా అనేకమంది ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. ఈ సమస్యలు పట్ల గతంలో కూడా జనసేనపార్టీ తరపున పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చామని అన్నారు.. కావున తమరు వెంటనే ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుచున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## లక్కవరపుకోట జనసేన నాయకులు ఆధ్వర్యములో ఆత్మీయ సమావేశం



**లక్కవరపుకోట, (జనస్వరం)** : జనసేన నాయకులు రామెళ్ళ శివాజీ, రావాడ నాయుడు, షేక్ ఫిరోజ్, అలమండ రాంబాబు, పిల్లా సురేష్ ఆధ్వర్యములో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని ఎలా ముందుకు తీసుకుని వెళ్ళాలి. కార్యచరణ ఎలా చేయాలని విశ్లేషణ చేసారు. అలాగే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉండొచ్చనే ఊహాగానాలు గతంలో బలంగా వీచాయి. అందులో భాగంగా వచ్చే ఏడాది జూన్, జులైలో ఎన్నికలు ఉండొచ్చని తాజాగా మళ్లీ కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనసైనికులు కథనరంగంలోకి దూకాల్సిన సమయం వచ్చింది. పార్టీ అధిష్టానం ఆదేశాల కోసం ఎదురు చూడకుండా మన పని మనం మొదలు పెట్టడం మంచిది. పదవులు ఎవరికి వచ్చాయి, గుర్తింపు దక్కిందా లేదా, అధిష్టానం వ్యవహారశైలి ఎలా ఉంది అనే అంశాలను పక్కనపెట్టి ఎన్నికల కోణంలోనే మన ఆలోచనా సరళి ఉండాలని అన్నారు. తాత్కాలిక అవరోధాలు, చిన్న చిన్న విషయాలు పట్టించుకొని వెనుకడుగు వేస్తే మళ్లీ ఐదేళ్లు బాధపడాల్సిందే. ఈ ఎన్నికలు జనసేనకు చాలా కీలకం. పార్టీని రక్షించుకునే కీలక సమయం. పాతికేళ్ల ప్రస్థానానికి ఈ ఎన్నికలు నాంది. బలమైన, దుర్భేధ్యమైన జనసేనను నిర్మించుకోవడానికి సువర్ణావకాశం. పార్టీ బలపడితే పదవులు, హోదాలు, అవకాశాలు వాటంతటవే వస్తాయి. కాస్త ముందు, వెనుక అంతే. కష్టపడే వాడికి ఏదో ఒకరోజు కచ్చితంగా స్థాయికి తగ్గ గుర్తింపు వస్తుంది. ఎవరి మీదో అలక, కోపంతో మనం వెనకడుగు వేస్తే నష్టపోయేది పార్టీ మాత్రమే కాదు మనం కూడా అని తెలిపారు. కాబట్టి మిత్రులు మనలో అంతర్గత విబేధాలు, చిన్న చిన్న మనస్పర్థలు వీడి కదనరంగంలోకి దిగాలని అభ్యర్థించారు. గ్రామాల్లో పార్టీ నిర్మాణంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా మీ ప్రణాళికలు, ప్రయత్నాలు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమములో ముఖ్య నాయకులు గొరపల్లి రవికుమార్, వేపాడ మండలం అధ్యక్షులు సుంకరి అప్పారావు, పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లువలస శ్రీను తదితరులు ముఖ్య నాయకులను పాల్గొన్నారు.


## జగనన్న ఇళ్ల కాలనీని పర్యవేక్షించిన మంత్రాలయం జనసేన నాయకులు



**మంత్రాలయం ( జనస్వరం )** : మంత్రాలయం మండల జనసేనపార్టీ నాయకుడు ఏసేపు రచ్చమర్రి గ్రామం లో వైయస్సార్ కాలనీని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాలనీ గృహ నిర్మాణంలు స్టార్ట్ చేయడం జరిగిందని అన్నారు. అక్కడ ఆ గృహ నిర్మాణాలు ఏమాత్రం స్టాండర్ట్ లేకుండా మట్టిపై 8 ఇంచెస్ కాంక్రీట్ వేస్తున్నారు. అక్కడ కాలనీలో ఖాళీ ట్రాక్టర్ పోతేనే మట్టిలో కూరుకుపోయే పరిస్థితి ఉందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం గృహ నిర్మాణాలు కింద ఏమాత్రం స్టాండర్డ్ లేకుండా ప్లాట్ ఎలా ఉంటే అలా ఏమాత్రం లెవెల్ లేకుండా బురద మట్టిలో ఇల్లులు కట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ప్రభుత్వం కట్టిన ఇంట్లో నిర్మాణాలు ప్రజల కోసం కడుతున్నారో తెలియదు. పేర్ల కోసం కడుతున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## అరకు – లకేపుట్టు గ్రామంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయాలి : సాయిబాబా దురియా

**అరకు ( జనస్వరం )** : నియోజకవర్గం పెదబయలు మండలము అడుగుల పుట్టు పంచాయితీ పరిధిలోగల లకేపుట్టు గ్రామంలో జనసేన మాజీ (ఎంపిటిసి ) సాయిబాబా దూరియా. పల్టాసింగ్ ప్రశాంత్. జాగరపు పవన్ కుమార్ ఆధ్వరంలో ఆయా గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో సమావేశం అయ్యారు. జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు ఇంటింటికి తీసుకెళ్లారు. గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ను డ్రైనేజ్ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని గ్రామస్తులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతోనిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా మాట్లాడుతూ గిరిజనుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పుకొని ఈ ప్రభుత్వం మారుమూల ప్రాంతమైన లకే పుట్టు (పిటిజి ) గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలని ప్రభుత్వంపై ధ్వజమెత్తి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే డ్రైనేజీ మరియు రోడ్ల సదుపాయం, జగనన్న ఇల్లు కాలనీ నిర్మించి వాళ్ళని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దీనికి ముందు పర్యటించిన జనసేన పార్టీ నాయకులను గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుమారు వందమంది గిరిజనులకు జనసేనపార్టీ నాయకులుమాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా ఆధ్వర్యంలో బట్టలు ( వస్త్రాలు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులుపెదబయలు మండలం నుంచి కామరాజు, నాగరాజు, హుకుంపేట మండలం నుంచి చుంచు రాజు బాబు, పాడేరు మండలం నాయకులు. నందోలి మురళీ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన కార్యకర్తల జోలికివస్తే ఖబడ్దార్ : అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్

**పెనుకొండ, (జనస్వరం)** : పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములలో పేద ప్రజలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలను వైసీపీ నాయకులు ఆక్రమించుకుంటున్న తరుణంలో దానిని ప్రశ్నించినటువంటి జనసేన నాయకులపై వైసీపీ ప్రభుత్వం జనసేన నాయకులు 5 మంది పైన కేసులు మోపి వైసీపీ నాయకుల వత్తిల్లతో నాయకులను పోలీసులతో చేత వారిని కొట్టించి ఇబ్బంది పెట్టడం జరిగింది. ప్రభుత్వ భూములను కబ్జా చేసినటువంటి వైసీపీ నాయకులు తన పని నిమిత్తం రోడ్డుపైన వస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి సురేష్ ఆయన కుమారునిపై వైసీపీ నాయకులు విచక్షణారహితంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్నటువంటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, అబ్దుల్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ఆకుల ఉమేష్, సాకే పవన్ కుమార్, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, అవుకు విజయ్ కుమార్, పెనుగొండ నియోజకవర్గ నాయకులు అందరూ కలిసి దాడిలో గాయపడినటువంటి సురేష్ ని, ఆయన కుమారున్ని, అక్రమ కేసులు బానాయించిన నాయకులని పరామర్శించి వారి కుటుంబాలకి మనోధైర్యం నింపడం జరిగింది. ఎవరైతే దాడి చేశారో వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించి వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.



## నరవ గ్రామంలో గల కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో 24 గంటల నిరాహార దీక్ష

**పెందుర్తి ( జనస్వరం )** : 88 వార్డ్, నరవ గ్రామంలో గల కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో 24 గంటల నిరాహార దీక్ష చేయడం జరిగింది. స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ నరవ గ్రామంలో కళ్యాణ మండపం బడుగు బలహీన వర్గాల ప్రజల శుభకార్యాలకు, పుట్టినరోజులకు వివాహ మహోత్సవములకు, దిన కార్యాలకు, డ్వాక్రా మహిళా శిక్షణ తరగతులకు, మీటింగ్ లకు ఎంతో ఉపయోగంగా ఉండేది. 3 సంవత్సరాల క్రితం నరవ సచివాలయం అద్దె బిల్డింగ్ లో పెట్టడానికి ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే కళ్యాణమండపంలోకి సచివాలయాన్ని పెట్టారు. ఆనాడు జనసేన పార్టీ ద్వారా తీవ్రంగా వ్యతిరేకించాం, అప్పుడు స్థానిక నాయకులు మేము మీకు 6 నెలలలో కళ్యాణమండపని ప్రజలకు అందుబాటులో తీసుకోని వస్తాం ఈ సచివాలయాన్ని వేరే ప్రదేశంలో మారుస్తామని బదులిచ్చారు. 6 నెలలు గడిచిన తర్వాత పలుమార్లు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసికొని వచ్చిన వారు నుంచి ఏటువంటి స్పందన లేదు. వారి మధ్య వైదొరకు నిరసనగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం లో 24 గంటల నిరాహార దీక్ష చేయడానికి మొదలుపెట్టాం ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిలు కళ్ళు తెరిచే ఈ కళ్యాణ మండపం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి తగు చర్యలు చేయాలని, ప్రభుత్వ పెద్దల దృష్టికి మీడియా వారు కూడా తీసుకొని వెళ్లి మాకు సహకరించాలని కోరడం జరిగింది. స్థానిక నాయకులు గళ్ళ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల నుంచి పనులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు మ ఏర్పాటు చేయడంలో చిత్తశుద్ధి లేదని, ఈరోజు రాష్ట్రంలో ఏ సమస్య ఉన్న వారి పరిష్కార మార్గం జనసేన పార్టీ గెలుపు మాత్రమే అని, ప్రజలందరూ జనసేన పార్టీ వైపు నిలబడితే తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రజలకు ఏ సమస్య లేకుండా పరిపాలన జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంధ్రెడ్డి చిన్నారావు, మోటూరు చైతన్య, గవర శ్రీను ప్రవీణ్, నాయుడు, శివ, గవర నానాజీ, నవీన్, రవి బాబు, గవర పరమేశు, రాడి తేజ, గిరీ, వీరా మహిళలు మీనాక్షి, జయ మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యంలో జనం కోసం జనసేన వనసంరక్షణ 366వ రోజు



**జగ్గంపేట ( జనస్వరం )** : జనం కోసం జనసేన 366వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ ద్వారా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర ఆద్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం గండేపల్లి మండలం, గండేపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 900 మొక్కలు మరియు 900 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 111895 మొక్కలు మరియు 13300 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. జనం కోసం జనసేన 367వ రోజు శనివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు గండేపల్లి మండలం మల్లేపల్లి, కె. గోపాలపురం, కిర్లంపూడి మండలం, రామచంద్రపురం మరియు తామరాడ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే వరకు ఉద్యమం చేపట్టిన ప్రజా సంఘాలు, జనసేన మద్దతు

కడప ( జనస్వరం ) : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణం లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నమయ్య జిల్లా ప్రజాసంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే తిరిగి ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాలజేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుండి నిరాహార దీక్షలు మొదలుపెట్టారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటైన అంబేద్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే అపహరించారని దీనిపై రాయచోటి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ అంబేద్కర్ విగ్రహాన్ని ఎవరు మాయం చేశారో ఇంతవరకు పోలీసులు కనిపెట్టలేకపోయారని ,రాయచోటి పట్టణ వ్యాప్తంగా దాదాపుగా 100 సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పట్టణ నడిబొడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అపహరించిన వారి ఆచూకీ సీసీ కెమెరాలలో లేదని పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని జేఏసీ నాయకులు దుయ్యబట్టారు. పట్టణ నడిబొడ్డిలో అంబేద్కర్ విగ్రహం ఉంటే దళిత బడుగు బలహీన వర్గాలు చైతన్యవంతులై వారి హక్కులను గురించి నిలదీస్తారని భయపడుతున్న వారే ఈ దుర్మార్గానికి



నిర్మాత జాతీయ నాయకుడు అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కోసం అర సెంటు కూడా లేని జాగా ఇవ్వడానికి ఇష్టపడడం లేదని అన్నారు. రాయచోటి కోర్టు ఎదురుగా ఉన్న అరసెంటు జాగాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినప్పటికీ ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని వారన్నారు. కుల వ్యవక్ష కు ఇంతకు మించిన ఆధారాలు ఇంకేం కావాలని వారు అన్నారు.అనంతరం నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి జనసేనపార్టీ కోఆర్డినేటర్ రామ శ్రీనివాస్ మాట్లాడుతూ... అంబెద్కర్ విగ్రహాన్ని దొంగలించన వారిని పట్టుకుని శిక్షించాలి అదేవిధంగా తొలగించిన స్తానంలోనే తిరిగి ప్రతిష్టించాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు.

## బోసుబొమ్మ వద్ద హుటాహుటిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్న: కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ ( జనస్వరం )** : నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 206వ రోజున 43వ డివిజన్ రాజపుట్ వీధి, పి.ఎన్.ఎం. స్కూల్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం ఈ నెల 2వ తేదీన నెల్లూరు నగరంలోని బోసుబొమ్మ సెంటర్ వద్ద పవనన్న ప్రజాబాట 200వ రోజు సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేకపోవడంతో చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటించి ఈ సంఘటనను తెల్పడంతో హుటాహుటిన ప్రభుత్వ అధికారులు ఇప్పుడు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని, గత కొన్నేళ్లుగా విగ్రహం లేకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన వీరు ఇప్పటికైనా మేల్కొని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం తెస్తున్న మార్పులకు ఈ సంఘటన ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ప్రజలందరూ తమని అపూర్వంగా ఆదరిస్తూ ఇంటింటికీ ఆహ్వానించి తమ సమస్యలు ఏకరువు పెడుతుంటే వైసీపీ ప్రభుత్వంలో వణుకు మొదలైందని, తాము లెవనెత్తుతున్న సమస్యలను అధికారులు పలు ప్రాంతాల్లో తీరుస్తున్నారని, సమస్యలు పరిష్కారం కాని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా సేన కోసం..నా వంతు కు "ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్" రూ 4,30,079 విరాళం

న్యూస్ ( జనస్వరం ) : నా సేన కోసం.. నా వంతు.. కార్యక్రమంలో భాగంగా "ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్" రూ 4,30,079 విరాళం జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు గారి చేతుల మీదుగా చెక్కు రూపంలో జనసేన పార్టీకి అందజేశారు. "ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్" వేణు పులుగుజ్జు, పృథ్వీ యన్నం ఆధ్వర్యంలో సమష్టిగా ఈ విరాళం సేకరించి జనసేన నా సేన కోసం.. నా వంతు కార్యక్రమానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేస్తోన్న పోరాటానికి "ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్" మద్దతుగా నిలబడడం అభినందనీయమని, మంచి పరిపాలన ప్రజలకు అందించటమే జనసేన లక్ష్యమని అన్నారు. చెక్ అందజేసిన వారిలో "ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్" సభ్యులు గూడపాటి గోపాలకృష్ణ, తేజ దామెర్ల, బాలు పులుగుజ్జు, తుకారాం పులుగుజ్జు, నాగార్జున అల, సురేష్ బర్మా, కంచెర్లపాటి సిద్దార్థ ఉన్నారు.



## ఇప్పటం ప్రజలకు అండగా కెనడా జనసైనికులు - 3,33,333 రూ. జనసేనపార్టీకి విరాళం




న్యూస్ ( జనస్వరం ) : ఇప్పటం గ్రామంలో ఇళ్ళ కూల్చి వేతకు గురైన కుటుంబాలకు ఒక్కక్కరికి రూ. 1లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన సంగతి తెలిసిందే. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారికి చేయూతగా మేము సైతం అంటూ కెనడా జనసేన టీం రూ. 3,33,333 లక్షలు జనసేన పార్టీకి విరాళంగా అందజేసారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని మంచి పరిపాలన, మార్పు రావాలంటే అది పవన్ కళ్యాణ్ గారితోనే సాధ్యమని అన్నారు. కళ్యాణ్ గారు చేసే ప్రతి ఒక్క కార్యక్రమానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సప్త సముద్రాలు దాటి వృత్తిరీత్యా మేము మా విధులను నిర్వర్తిస్తూనే, ఆంధ్ర రాష్ట్ర సుభిక్షం కోసం నిరంతరం జనసేనపార్టీకి అండగా ఉంటామని తెలియజేశారు. రానున్న రోజుల్లో మా కెనడా టీమ్ తరుపున మరిన్ని కార్యక్రమాలను చేయాలని సంకల్పించామన్నారు.